manachourasta
# మన చౌరాస్తా
The Complete News way

మన చౌరాస్తా
Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 219 | శుక్రవారం | 07.02.2025



# ఎమ్మెల్యేలకు సీఎం క్లాస్

అందరూ జాగ్రత్తగా ఉండాలి.. ఎవరూ లైన్ దాటొద్దు..

సమస్యలు ఉంటే నాకు చెప్పండి.. నేరుగా రాహుల్ గాంధీని కలవండి

నేను మీకు అపాయింట్మెంట్ ఇప్పిస్తా..

**హైదరాబాద్, మన చౌరాస్తా ప్రతినిధి :** అనుకున్నట్టే టీ కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష సమావేశం వాడీవేడిగా సాగింది. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం సుమారు ఐదు గంటల పాటు సాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే విధంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కుల గణన ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలపై రేవంత్ రెడ్డి మాట్లాడగా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నియోజకవర్గాల వారీగా నిధుల కేటాయింపు గురించి భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసినట్టుగా తెలిసింది. ఇక ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని లేకపోతే పార్టీ దృష్టికి తీసుకురావాలని అలా కాకపోతే నేరుగా రాహుల్ గాంధీని కలవాలంటే తానే అపాయింట్మెంట్ ఇప్పిస్తారని రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలతో అన్నట్లు తెలిసింది. డిన్నర్ పార్టీలు గ్రూప్ మీటింగ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని మీడియాకు తెలిసేలా హడావిడి చేసుకోవద్దని ఆయన సూచించారు. కులగణన, వర్గీకరణ అంశాలను ప్రజల్లోకి బాగా తీసుకెళ్లాలని పది రోజుల్లో బీసీ వర్గీకరణ ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి శాసనసభ్యులకు సూచించారు.ఎస్సీ వర్గీకరణ పై సూర్యాపేటలో ఒక బహిరంగ సభ బీసీ రిజర్వేషన్లపై గజ్వేల్ లో ఒక సభను పెట్టాలని సమావేశంలో నిర్ణయించారు.



## జర్నలిస్టులపై బెదిరింపులు సరికాదు

- కలెక్టర్ స్పందించి ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలి
- టీఎస్‌జేయూ డిమాండ్

3 లో



## విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## మార్చి 20లోగా స్థానిక ఎన్నికలు

3

- రెండు వారాల్లో నోటిఫికేషన్?



## స్థానిక సంస్థల్లో మన సత్తా చాటాలి

2

- గ్రామాల్లో బీఆర్ఎస్ సమావేశాలు..

General News



# విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**▪ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** విద్యార్థులకు ప్రభుత్వం అదిస్తున్న అన్ని సౌకర్యాలను అందుబాటులో తీసుకురావాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చిల్పూర్ మండలం రాజవరం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు స్టాక్ రిజిస్టర్ ల నిర్వహణ తీరును చెక్ చేశారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలను పెంపొందించేందుకు నిర్మించిన గదులను వినియోగించుకోవాలని కెజిబివి ప్రత్యేక అధికారి ప్రశాంతికి తెలిపారు. పాఠశాల మరమ్మతుల పనులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల గదుల కిటికీలు, తలుపుల పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వంట గదిని పరిశీలించి విద్యార్థుల భోజనం కోసం వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షల సమయం సమీపించినందున విద్యార్థులు అందరూ హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. గణితంపై పట్టు సాధించేందుకు స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. 100 శాతం ఫలితాలు సాధించాలన్నారు. వైద్య సౌకర్యాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుంటూ సమయానికి ఆహారం, నిద్ర అవసరమని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. తద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఇతర వసతులపై కలెక్టర్ ఆరా తీయగా తాగునీటికి, వినియోగానికి నీరు సరిపోవట్లేదని క్రీడా వస్తువులు సరిపోను లేవని, డిజిటల్ తరగతుల ఎక్విప్మెంట్ రిపేర్ చేయించాలని కలెక్టర్ దృష్టికి తేగా వేసవి దృష్ట్యా బోర్ లో భూగర్భ జలాలు అడుగంటినందున నీరు తక్కువగా వస్తున్నదని స్పెషల్ ఆఫీసర్ వివరించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం చిల్పూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి రికార్డుల నిర్వాణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండెన్సీ , ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, ధ్రువీకరణ పత్రంల జారి పై అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి, ఎంపీడీవో వెంకన్న, తాసిల్దార్ సరస్వతి, డిటి రామారావు కేజీబీవీ ఉపాధ్యాయులు ఉన్నారు.

# రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు పంపండి

**– రోడ్లు, భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్**

**జనగామ, మన చౌరాస్తా :** హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో గురువారం రాష్ట్ర రోడ్ల నిర్మాణ, విస్తరణ వ్యవస్థ పై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రోడ్లు, భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధాని వరకు నాలుగు లైన్ ల రోడ్డు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాల వరకు డబుల్ లైన్ రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు పంపించాలని అన్ని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. అలాగే జిల్లా స్థాయిలో ఈ రోడ్ల విస్తరణకు కలెక్టర్ చైర్మన్ గా... రోడ్ల నిర్మాణ ఏజెన్సీ నుంచి ఒకరు, ఈఈ ఒకరు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని తెలిపారు.





# స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

**నర్మెట, చౌరాస్తా :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆ పార్టీ నాయకులు అన్నారు. జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ నర్మెట మండలం క్లస్టర్ 2 ఇన్‌చార్జిలు మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి, జనగామ పట్టణ మాజీ కౌన్సిలర్లు పేర్ని స్వరూప, వాంకుడోత్ అనిత, జనగామ మాజీ ఏఎంసీ డైరెక్టర్ సేవెల్లి మధు, జనగామ పట్టణ భీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్ జనగామ పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు త్రియంబకేష్ గురువారం నర్మెట మండలంలోని అమ్మపురం , మచ్చుపహాడ్, సూర్యబండ తండా గ్రామాలలో భీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తలతో సన్నహక సమావేశం నిర్వహించారు. త సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎలక్షన్స్ లలో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని కోరారు.

# చెరువులు నింపె ఆలోచన కాంగ్రెస్‌కు ప్రభుత్వానికి లేదా?

**సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ రెడ్డి**



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గంలో చెరువులు కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు ఎప్పుడు నింపుతారని మాజీ సర్పంచుల పోరం జిల్లా ఉపాధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జనగామ నియోజకవర్గంలో చెరువులు నిండుగా ఉండి పంటలుగా సస్యశ్యామలంగా పండి రైతుల కన్నులలో ఆనందం నింపిన చరిత్ర పోయి నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చెరువులు ఎండి భూగర్భ జలాలు అడుగంటి అన్నదాతలు పంటలు ఎండుతూ హరిగోశ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాంతంలోని చెరువులు నింపుతుంటే మన జనగామ నియోజకవర్గం లోని కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులను ఎండబెడుతుంది అని ఎద్దేవా చేశారు. బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామ శివారు లోగల కొలనుపాక వాగు గత పది రోజులుగా మత్తడి పోస్తుంది. బచ్చన్నపేట మండలంలోని ప్రతి చెరువు నీళ్లు లేక ఎండుతున్నాయి. వీటికి కారణం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం చేతకాని తనం అని విమర్శలు చేశారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న హాయంలో తాము జనగామ నియోజకవర్గంలోని ప్రతి చెరువుని దగ్గరుండి నింపామని ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అని అన్నారు. ఇప్పటికే ఎండలు బాగా కొడుతున్న తరుణంలో మార్చి, ఏప్రిల్ నెల వరకు పూర్తిగా పంటలకు నీళ్లు అందడం కష్టమవుతుందని, రైతులకు చేతికి అందాల్సిన పంట అందకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చెరువులు నింపే ప్రయత్నం చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. లేకపోతే జనగామ నియోజకవర్గం రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనమండలి, శాసన సభలో ఆమోదం పొందిన తరుణంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మద్దూరు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, మద్దూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోహర్, మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలిత, మల్లేశం, మద్దూరు యూత్ అధ్యక్షులు బియ్య మహేష్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి వీరేందర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, ఎర్రబచ్చల శ్రీకాంత్, మజీ సర్పంచులు బోయిన శ్రీనివాస్, రామడుగు బాలరాజు, కొమురవెల్లి మాజీ డైరెక్టర్లు బచ్చల శ్రీనివాస్, ముస్యాల మనోహర్, గ్రామ శాఖల అధ్యక్షులు షౌకత్ బాయ్, గణేష్, ప్రకాశం, బాలనర్సయ్య, బాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమయ్య, ఫజిల్ భాయ్, కనకచంద్రం, పాకాల ప్రవీణ్, పుల్లూరి రాజు, అవినాష్, రమేష్, పరుశురాం, భాస్కర్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Local News



# జర్నలిస్టులపై బెదిరింపులు తగవు

- బెదిరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి
- టీఎస్‌జేయూ నేతల డిమాండ్

**భూపాలపల్లి, మన చౌరాస్తా :** పత్రిక, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించేలా జర్నలిస్టును బెదిరింపుల గురి చేస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యూ.జే.ఐ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి జల్డి రమేష్‌లు డిమాండ్ చేశారు. గురువారం కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భూపాలపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కులం, నివాసం, ఆదాయం సర్టిఫికెట్ల జారీ విషయంలో ఆలస్యం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఓ జర్నలిస్ట్ కథనం ప్రచురించగా ఆ సమస్యను పరిష్కరించాల్సిన అధికారి కథనం రాసిన జర్నలిస్టును కార్యాలయాలనికి పిలిచి బెదిరింపులకు గురిచేడాన్ని టీఎస్‌జేయూ తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలు వెలికితీయడంలో జర్నలిస్టు పాత్ర కీలకమని అలాంటి సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే జర్నలిస్ట్ హక్కులు అణచివేసేలా ప్రవర్తస్తూ బెదిరింపులకు గురిచేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా, జర్నలిస్టుల గౌరవం, హక్కులు కాపాడేలా సదరు అధికారిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో జర్నలిస్ట్ లంతా ఏకమై పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

WANTED విలేకరులు కావలెను
www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



## మార్చి 20లోగా
# స్థానిక ఎన్నికలు

- రెండు వారాల్లో నోటిఫికేషన్?
- లోకల్ బాడీస్‌పై కాంగ్రెస్ ఫోకస్

**వరంగల్, మన చౌరాస్తా :** తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోంది. రెండువారాల్లో నోటిఫికేషన్ వస్తుందన్న ప్రచారం జరుగుతోంది. అతేకాదు.. మార్చి 20వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయట. ఈ నేపథ్యంలో అధికార పార్టీ వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే.. పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమావేశమయ్యారు. ఆ పార్టీ నేతలు భావించిన మాదిరిగానే ముందుగా కులగణన రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి చర్చించింది ప్రభుత్వం. రాజ్యాంగం ప్రకారం తెలంగాణ ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని కేంద్రం ఆమోద ముద్ర వేయాలి. లేకుంటే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కేటాయిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలోనే గురువారం పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి, ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఎమ్మెల్యేలను జిల్లాల వారీగా నాలుగు గ్రూపులుగా విభజించి సమావేశమయ్యారు. జిల్లాలు, నియోజకవర్గాల వారీగావున్న సమస్యలపై చర్చించారు. ఎమ్మెల్యేల సమస్యలను తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిస్థాయిలో ఫోకస్ చేసింది అధికార కాంగ్రెస్ పార్టీ. రెండు వారాల్లో నోటిఫికేషన్ ఇచ్చి.. మార్చి 20వ తేదీ లోగా ఎలక్షన్ ప్రక్రియ పూర్తి చేయనుంది.




# కురుమ సంఘ యూత్ అధ్యక్షుడి మంత్రి కరుణాకర్

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** బచ్చన్నపేట మండలంలోని చిన్నరాంచర్ల గ్రామంలో మండల కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి ఏంటే శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ కురుమ యూత్ అధ్యక్షుడిగా మంత్రి కర్ణాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కే కే రాజు, మండలం యూత్ అధ్యక్షులు కర్రే నరేష్, గుత్తి సిద్దిరాములు, మల్గ సిద్దులు, మల్లేష్ బండారి అశోక్, మల్గ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభాస్‌కు జోడీగా
# సాయి పల్లవి!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. రీసెంట్ గా రెండు బ్లాక్ బస్టర్స్ తో ఫుల్ జోష్ లో ఉన్నాడు రెబల్ స్టార్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ సినిమా సంచలన విజయం సాధించింది. యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. మరోసారి ప్రభాస్ సత్తా ఎంతో బాక్సాఫీస్ కు రుచి చూపింది సలార్ ఈ సినిమా దాదాపు రూ. 700 కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇప్పుడు ఈ సినిమాకు సెకండ్ పార్ట్ ను తెరకెక్కించనున్నారు. అలాగే నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి సినిమా చేశాడు ప్రభాస్. ఇక ఈ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాక్సాఫీస్ ను షేక్ చేసింది కల్కి.. ఏకంగా రూ. 1000 కోట్లకు పైగా వసూల్ చేసి ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల షూటింగ్స్ తో బిజీ బిజీగా గడుపుతున్నాడు ప్రభాస్. త్వరలోనే రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలతో పాటు సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్, ప్రశాంత్ సలార్ 2, కల్కి 2 సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు హనురాఘవపుడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. హను తెరకెక్కిస్తున్న సినిమాకు ఫౌజీ అనే ఆసక్తికర టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమా యుద్ధనేపథ్యంలో ఉంటదని టాక్. కాగా ఈ సినిమా పూజాకార్యక్రమం ఆ మధ్య మొదలైంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ను కూడా ప్లాన్ చేస్తున్నారు. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా ఇమాన్వీ నటిస్తుందని కన్ఫార్మ్ చేశారు. అయితే ఇప్పుడు ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఫౌజీ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. పీరియాడిక్ కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఫ్లాష్ బ్యాక్ స్టోరీలో హీరోయిన్ గా సాయి పల్లవి అయితే బాగుంటుందని భావించిన దర్శకుడు ఆమెను సంప్రదించినట్టు తెలుస్తుంది. మరి ఈ వార్తల్లో వాస్తవం ఎంత అన్నది తెలియాల్సి ఉంది. గతంలో హనురాఘవపూడి దర్శకత్వంలో సాయి పల్లవి పడిపడి లేచే మనసు సినిమా చేసిన విషయం తెలిసిందే..!